విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 12, అక్టోబర్ 2024

క్రీడల్లో గెలుపోటములు సహజం..

విశాలాంధ్ర - చాగలమర్రి : క్రీడల్లో గెలుపోటములు సహజమని టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు అన్సర్ బాష అన్నారు. శుక్రవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో రాయలసీమ స్థాయి సిద్ధిక్ మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ రాయలసీమలోని వివిధ ప్రాంతాలకు చెందిన 20 జట్లు పాల్గొంటున్నాయన్నారు. ఈ పోటీల్లో విజేతలకు మొదటి బహుమతి రూ.10 వేలు, రెండో బహుమతి రూ.7 వేలు, మూడో బహుమతి రూ.5 వేల నగదు బహుమతులను అందజేస్తామన్నారు. కార్య క్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ జల్సాగౌస్, హెచ్‌ఎం కోటయ్య, పీడీ దాదా పీర్, టీడీపీ నాయకులు మౌళాలి, హనీఫ్, ఖలీల్, గడెకారి మహమ్మద్, ఆకుల ఇర్షాద్, ముల్లాషఫీ, గఫార్, రాజేష్, రఫి, అబ్దుల్లా పాల్గొన్నారు.

రతన్ టాటా మృతి బాధాకరం..

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : గొప్ప విలువలున్న పారిశ్రామికవేత్త రతన్ టాటా మృతి బాధాకరమని టీడీపీ నాయకులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయం నందు రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ నాయకులు ఎంపీ శివరామిరెడ్డి ఆధ్వర్యంలో రతన్ టాటా చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించారు. దేశం గర్వించదగ్గ సేవలందించిన రతన్ టాటా మృతి బాధాకరమన్నారు. సంపదను సృష్టించి అన్ని వర్గాలకు అందించారన్నారు. ఆయన మృతి పరిశ్రమల రంగానికేకాక దేశ ప్రజలకు తీరని లోటన్నారు. టైలర్ రాముడు, మంద విజయ్, ఎమ్మార్పీఎస్ దస్తగిరి, రామ్మోహన్, నర సయ్య, మంద బాష, ఎలీషా, వెంకటేష్, నారాయణ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయాన్ని స్థాపించాలి..

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల నందు కేంద్రీయ విద్యాలయాన్ని స్థాపించాలని ఆల్ మెవా జిల్లా గౌర వాధ్యక్షులు ఎస్‌ఎండీ అబు లైస్, జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్ పాషా, జిల్లా వైస్ ప్రెసిడెంట్ మహ మ్మద్ గౌస్, నబీ రసూల్ తదితరులు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణీయను కోరారు. శుక్రవారం వారు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాలలో పీఎంజేవైకే స్కీం ద్వారా నిర్మిస్తున్న 6 భవన సముదాయాల్లో ఉర్దూ ప్రభుత్వ జూనియర్ కళాశాల, సద్భావన భవన్‌ల నిర్మాణ ప్రక్రియ ఇంతవరకు ప్రారంభించలేదన్నారు. ఈ భవనాల నిర్మాణ ప్రక్రియ త్వరిగా మొదలుపెట్టాలని, నంద్యాల నందు వివిధ కేంద్ర సంస్థలు ఉండి అందులో పని చేసే ఉద్యోగుల పిల్లలు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారన్నారు. కేంద్రీయ విద్యాలయాన్ని నంద్యాలలో స్థాపించాలని, గతంలో స్థల కొరత వల్ల దీన్ని డోన్‌కు తరలించడం జరిగిందన్నారు. హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న దూరదర్శన్ కేంద్రం ఉపయోగంలో లేక ఐదు ఎకరాల విస్తీర్ణంలో చుట్టూ ప్రహరీ గోడతో పాటు లోపల భవనాలు కలిగి ఉండి ఖాళీగా ఉందని, అక్కడ స్థాపిస్తే బాగుంటుందని కలెక్టర్‌కు వివరించారు.

సుబ్బయ్య కుటుంబానికి ఆర్థిక సాయం..

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : మండలంలోని సిద్దాపురం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త ఈసం సుబ్బయ్య ఆకస్మికంగా మృతి చెందాడు. దీంతో శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు శివ ప్రసాద్ రెడ్డి, నాగూర్ ఖాన్ రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు.

చెడుపై మంచి విజయం..

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : విజయదశమి సందర్భంగా అరచేతిలో ఇమిడేంత ధర్మ కోల్‌పై ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు విజయ్ టేకు, జగడ రంగుల మేలవింపుతో విజయ దుర్గ మాత చిత్రాన్ని గీచారు. చెడుపై మంచి విజయాన్ని సూచిస్తుం దని, పండుగ రోజున దేశ ప్రజలందరూ సుఖ శాంతులతో వర్ధిల్లాలని విజయ్ తన ఆసక్తిని వెల్లడించారు.

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వేడుకున్నా : మంత్రి

విశాలాంధ్ర - నంద్యాల : తెలుగు రాష్ట్రాల్లో ఉండే భక్తులకు మంత్రిఎన్‌ఎండీ ఫరూక్ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నంద్యాల ఒకటో వార్డు కౌన్సిలర్ నాగార్జున ఆహ్వానం మేరకు హరిజన పేటలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాన్ని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్‌ఎండీ ఫరూక్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ అత్యంత విశిష్టమైన అమ్మవారి జన్మనక్షత్రమైన మూలా నక్షత్రం రోజున నంద్యాల ఒకటో వార్డులో ఏర్పాటు చేసిన అమ్మవారిని దర్శించుకోవడం అదృష్టమన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగ చేసుకుంటారని రాబోయే రోజుల్లో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందు కెళ్లేలా దీవించాలని అమ్మ వారిని ప్రార్థించామన్నారు. సీఐ సుధాకర్ రెడ్డి, వార్డు టీడీపీ నాయకులు గురు ప్రసాద్, గుల్లి, దుర్గ పాల్గొన్నారు.

CHANGE OF NAME

I SHAIK SAYEED AHAMED S/O SHAIK ABDUL AZEEZ, H.No: 29/340-A-9-1A, Saraswathi Nagar, Nandyal - 518501, Nandyal dist, A.P. hereby state that I have changed my name as SHAIK SAYEED AHAMED (OLD NAME)?? SHAIK SAYEED AHEMED (NEW NAME) and known SHAIK SAYEED AHEMED.

సాగునీటి బడ్జెట్‌లో 42 శాతం నిధులు కేటాయించాలి

విశాలాంధ్ర - నంద్యాల : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో చెడును పారద్రోలుతూ, మంచి దిశగా చేపట్టే కార్యక్రమాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని ప్రజలు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి తెలిపారు. చెడుపై మంచి గెలుపుకు ప్రతీకగా నిర్వహించే దసరా పండుగ సందర్భంగా ముఖ్యమంత్రికి దసరా శుభాకాంక్షలు తెలుపుతూ రాయలసీమ సమానాభివృద్ధికి కావలసిన అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు బొజ్జా లేఖ వ్రాసారు. శుక్రవారం నంద్యాల సమితి కార్యాలయంలో దశరథ రామి రెడ్డి మాట్లాడుతూ రాయలసీమలో ప్రతి ఎకరానికి సాగునీరు అందిస్తామని ఎన్నికల ప్రచారంలో భాగంగా రాయలసీమ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు, ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా రాయలసీమ సాగు నీటి రంగానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని లేఖలో విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వోతోముఖాభివృద్ధి చెందే లాగా, విధానపర నిర్ణయాలు తీసుకోవడానికి సహకరిస్తుందన్న భావనతో సాగునీటి రంగానికి సంబంధించి కొన్ని గణాంకాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. రాష్ట్ర విస్తీర్ణంలో, వ్యవసాయోగ్యమైన భూమిలో రాయలసీమ 42 శాతం కలిగి ఉందని, రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ యోగ్యమైన భూమిలో 44 శాతం భూమికి, సాగునీరు అందించే లాగా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం జరిగిందని, రాయలసీమలో ఉన్న వ్యవసాయ యోగ్యమైన భూమిలో కేవలం 21 శాతం భూమికి, సాగునీరు అందించేలాగా సాగునీటి ప్రాజె క్టుల నిర్మాణం జరిగిందని, రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ యోగ్యమైన భూమిలో 30 శాతం (రాష్ట్ర సగటు) భూమికి, నిర్మించిన సాగునీటి ప్రాజెక్టుల ద్వారా సాగునీరు లభిస్తున్నదని, రాయలసీమలో ఉన్న వ్యవసాయ యోగ్యమైన భూమిలో కేవలం 9 శాతం భూమికి, నిర్మించిన సాగునీటి ప్రాజెక్టుల ద్వారా సాగునీరు లభిస్తున్నదని, గత పాలకుల తప్పిదాల వల్ల రాయలసీమకు జరిగిన చెడును సరిదిద్ది మంచి జరిగే లాగా, దసరా పండుగ సందర్భంగా సంకల్పం చేపట్టాలని బొజ్జా విజ్ఞప్తి చేసారు. రాష్ట్ర సమగ్రతకు, సమగ్రాభివృద్ధికి అత్యంత కీలకమైన ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని, రాష్ట్ర సాగునీటి బడ్జెట్‌లో 42 శాతం నిధులను రాయలసీమ సాగునీటి రంగానికి కేటాయింపు దిశగా తొలి అడుగు వేయాలని కోరారు.

ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

విశాలాంధ్ర - నంద్యాల: చెడుపై మంచి, దుష్ట శక్తులపై దైవ శక్తుల విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగను జిల్లా ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, ఆనందంగా జరుపుకోవాలని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, న్యాయ శాఖ మంత్రి ఎన్‌ఎండీ ఫరూక్, రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణాలు శుక్రవారం శుభాకాంక్షలు తెలిపారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి, ఎంఎల్సీలు, ఎమ్మెల్యేలు సైతం ప్రజలందరూ విజయదశమి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అమ్మల గన్న అమ్మ, మూలపుటమ్మ, ఆ పెద్దమ్మ దుర్గమ్మతల్లి ఆశీస్సులతో జిల్లా ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు సిద్ధించడంతో పాటు నంద్యాల జిల్లా సమగ్ర అభివృద్ధి సాధించాలని వారు ఆ ప్రకటలో ఆకాంక్షించారు.

భారీ వర్షాల నేపథ్యంలో.. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - నంద్యాల: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన కారణంగా ఈ నెల 13 నుంచి జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని రకాల జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను అప్రమత్తం చేయాలని ఆమె సూచించారు. గ్రామాల్లో ఉన్న మట్టి మిద్దెలు, సంక్షేమ వసతి గృహాలు, పాఠశాల భవనాలపై ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో అన్నారు.

కనకాద్రిపల్లెలో తీవ్ర ఉద్రిక్తత

- వైసీపీ నాయకుడి ఇంటి అద్దాలు ధ్వంసం
- డీకే పట్టా భూ బాధితులు ఆందోళన

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల: మండలంలోని కనకాద్రిపల్లి గ్రామంలో గురువారం రాత్రి తీవ్రఉద్రిక్తత చోటు చేసుకుంది. డీకే పట్టా భూములు ఇప్పిస్తానని డబ్బులు తీసుకున్న వైసీపీ నాయకుడు తమ డబ్బులు తిరిగి చెల్లించాలని భూ బాధితులు ఆ నాయకుడి ఇంటిపై దాడి చేసి, ఇంటి కిటికీ అద్దాలను ధ్వంసం చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో భూ పంపిణీ జరుగుతుందని ప్రచారం జరగడంతో పలువురు పేదలు భూమికోసం అధికార పార్టీ నాయకులకు డబ్బులు చెల్లించినట్లు ఆరోపణలు వచ్చాయి. కొన్ని కారణాలతో నాడు భూ పంపిణీ ఆగిపోవడంతో నాయకుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కనకాద్రిపల్లి గ్రామంలో భూమి కోసం డబ్బులు చెల్లించిన బాధితులు పలుమార్లు ఆందోళనలు నిర్వహించారు. తాము నాయకుడికి ఇచ్చిన డబ్బులను తిరిగి చెల్లించాలని కోరుతూ స్థానిక పోలీస్ స్టేషన్‌లో గతంలో బాధితులు ఆశ్రయించారు. ఈ నేపథ్యంలోనే మరో మారు 40 మంది మేర బాధితులు ఆ నాయకుడు ఇంటి వద్దకు వెళ్లి ఆందోళన నిర్వహించి, ఇంటి అద్దాలను ధ్వంసం చేశారు. తమ డబ్బులను తక్షణమే చెల్లించాలని అతనిపై దాడి యత్నం చేశారు. బాధితులు పెద్ద ఎత్తున నిరసన ఆగ్రహం వ్యక్తం చేస్తూ చుట్టూ ముట్టడంతో అతను ఆర్‌ఎంపీ వైద్యుడు కావడంతో క్లినిక్‌లోనే ఉండిపోవాల్సి వచ్చింది. పోలీసులకు సమాచారం అందడంతో గ్రామానికి చేరుకుని, ఆ నాయకుడిని స్థానిక పోలీస్ స్టేష న్‌ను తరలించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి మండలంలో ఉద్రిక్తత పరిస్థితులు కొనసాగుతూనే ఉన్నాయి.

నిత్యాసర వస్తువులకు ప్రత్యేక కౌంటర్లు : జేసీ

విశాలాంధ్ర - నంద్యాల: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిత్యాసర వస్తువులు సరసమైన ధరలకు అందించేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ తెలిపారు. శుక్రవారం నంద్యాల పట్టణం శ్రీనివాస్ సెంటర్ సమీపంలోని రైతు బజార్‌లో పౌర సరఫరాల శాఖ ఏర్పాటు చేసిన ప్రత్యేక విక్రయ కేంద్రాలను జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ ప్రారంభించి వినియోగదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బహిరంగ మార్కెట్లో పామాయిల్, సన్ ఫ్లవర్ నూనెలు అధిక ధరలు వున్న నేపథ్యంలో నూనె మిల్లుల యజమానులు, వ్యాపారులతో మాట్లాడి వినియోగదారులకు సరసమైన ధరలకు అందించేందుకు వీలుగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. నంద్యాల పట్టణం శ్రీనివాస నగర్‌లోని రైతు బజార్, టేక్కె మార్కెట్ యార్డ్‌లో ప్రత్యేక విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసి వినియోగదారులకు అందిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు.

డెంగ్యూ కేసు నమోదు..

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలోని తొమ్మిదో వార్డులో ఓ బాలుడికి డెంగ్యూ పాజిటీవ్ నిర్ధారణ అయినట్లు ఆళ్ళగడ్డ సబ్ యూనిట్ మలేరియా అధికారి శివచంద్రారెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా డెంగ్యు సోకిన బాలుడి ఇంటి యందు, ఆ చుట్టూ పక్కలి ఇళ్ళలో ఫైరిత్రమ్ ద్రావణాన్ని పిచికారి చేసారు. కాలనీలో మురికి నీరు నిల్వ ఉన్నచోట్ల, మురికి కాలువల్లో అబెట్ ద్రావణాన్ని పిచికారి చేశారు. కాలనీలో ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించి, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేసారు. కాలనీలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు వైద్య పరీక్షలు చేసి, మందులను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ రాంలింగారెడ్డి, ఎంఎల్‌హెచ్‌పీ సురేంద్ర, హెచ్‌ఏలు మనోహర్, శేఖర్, ఏఎన్‌ఎం గార్లెట్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కేఈ సోదరులను కలిసిన సుబ్బారెడ్డి

విశాలాంధ్ర-డోన్ రూరల్: మాజీ ఉప ముఖ్యంత్రి మంత్రి కేఈ కృష్ణమూర్తి, కేయి ప్రతాప్ ను రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ధర్మారం మన్నె సుబ్బారెడ్డి హైదరా బాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారని డోన్ టీడీపీ నేతలు తెలిపారు. ఈ సంధర్భంగా సుబ్బారెడ్డి మాట్లా డుతూ చంద్రబాబు నాయుడి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, తనపై ఎంతో నమ్మకంతో రాష్ట్ర పదవిని అప్పగించారని, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా చూస్తానన్నారు. కేఈ బ్రదర్స్‌ను కలసిన వారిలో అలం కొండ నబి, మర్రి శ్రీరాములు, డోన్ పట్టణ టీడీపీ సమన్వయ కమిటీ చైర్మన్ ఆలా మల్లికార్జున రెడ్డి ఉన్నారు.

యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: దేశ అభివృద్ధిలో యువత పాత్ర చాలా కీలకమని ఆత్మకూరు రూరల్ సీఐ సురేష్ కుమార్ రెడ్డి తెలిపారు. పట్టణానికి చెందిన అబ్దుల్ హక్ అనే క్రీడాకారుడు క్రికెట్ క్రీడల్లో రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడంతో శుక్రవారం ఆత్మకూరు రూరల్ సీఐ క్రీడాకారునికి అభినందనలు తెలిపారు. అనంతరం రూరల్ సీఐ మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణానికి చెందిన అబ్దుల్ హక్ అనే క్రీడాకారుడు ఎస్‌జీఎఫ్ అండర్ 19 రాష్ట్రస్థాయి క్రికెట్ క్రీడ పోటీలకు ఎంపిక కావడం హర్షించదగ్గ విషయమన్నారు. పేద కుటుంబం నుంచి క్రీడాకారుడు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్టణానికి జిల్లాకు గర్వకారణం అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశ అభివృద్ధికి యువత పాత్ర చాలా కీలకమన్నారు. రాష్ట్ర స్థాయిలో ఎంపికైన క్రీడాకారుడు రాష్ట్ర స్థాయిలో రాణించి జాతీయ స్థాయికి వెళ్లాలని సీనియర్ క్రీడాకారులు ప్రోత్సహించారు.

సైబర్ నేరగాళ్ల వలలో డాక్టర్

విశాలాంధ్ర - నంద్యాల: జిల్లా కేంద్రంలోని ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్, సర్జన్ డాక్టర్ రామయ్య సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడ్డాడు. సైబర్ నేరగాళ్లు వాట్సాప్ కాల్ చేసి ఈ నెంబర్‌పై మనీ లాండరింగ్, హ్యూమన్ ట్రేటింగ్, ఛీటింగ్ కేసులు ఢిల్లీ పీఎస్‌లో నమోదయ్యాయని బెదిరించారు. సీబీఐ ఆఫీస్ నుంచి ఫోన్ చేస్తూ విచారణ చేస్తున్నామని చెప్పారు. తమ అకౌంట్‌కు రూ.39 లక్షలు పంపితే కేసుల నుంచి తప్పిస్తామని, లేకపోతే అరెస్ట్ తప్పదని బెదిరించారు. దీంతో డా.రామయ్య సైబర్ నేరగాళ్ల ఖాతాకు రూ.39 లక్షలు జమ చేశాడు. ఆ తర్వాత ఆయన టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సీఐ ఇస్మాయిల్ తెలిపారు. సీఐ ఇస్మాయిల్ మాట్లాడుతూ సైబర్ గాళ్ల పట్ల అనుమానం ఉంటే వెంటనే 1930కి డయల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు.

దసరా పండగ శుభాకాంక్షలు : మాజీ సర్పంచ్

విశాలాంధ్ర - బనగానపల్లె: దసరా పండగ సందర్భంగా మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. తన కార్యాలయంలో శుక్రవారం మాజీ సర్పంచ్ మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దసరా హిందువులకు ఎంతో ముఖ్యమైన పండగ అన్నారు. పాండవులు అరణ్యవాసం ముగించుకొని అజ్ఞాతవాసానికి వెళ్తూ జమ్మి చెట్టుపై ఆయుధాలు దాచి అజ్ఞాతవాసం ముగిసిన తరువాత అర్జునుడు జమ్మి చెట్టుపై ఆయుధాలను తీసుకొని ఉత్తర గో గహన యుద్ధం చేసి శత్రువులను జయించిన గుర్తుగా దసరా రోజున జమ్మి చెట్టు పూజ ఆయుధాలు పూజించడం జరుగుతుంది తెలిపారు. ఈ రోజున ఏ పని ప్రారంభించిన విజయవంతం అవుతుందని తెలిపారు. హిందువులు జరుపుకునే పండుగలో విజయదశమి పెద్ద పండుగని పేర్కొన్నారు.

ఉత్సవాలకు ముస్తాబైన జమ్మి చెట్టు ప్రాంతం

విశాలాంధ్ర - నందికొట్కూరు: మున్సిపాలిటీ పరిధిలో దసరా ఉత్సవాలకు ఆత్మకూరు రోడ్డులో ఉన్న జమ్మి చెట్టు శమీ వృక్షం దగ్గర శుక్రవారం పట్టణ పురపాలక సంఘం చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించడం జరిగింది. ముందుగా పట్టణ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రతి ఏడాది దాతల సహకారంతో దసరా ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా గత 10 రోజులుగా స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఉత్సవాలకు ఏర్పాట్లు చేశామని అన్నారు. పట్టణ ప్రజలు భక్తి శ్రద్ధలతో జమ్మి చెట్టు శమీ వృక్షం ను దర్శించుకొని విజయాలు పొందుకోవాలన్నారు.

మహానందీశ్వర స్వామి అమ్మవార్ల సేవలో సీఐడీ డైరెక్టర్

మహానంది - విశాలాంధ్ర : పుణ్యక్షేత్రంలో సీఐడీ డైరెక్టర్ నగేష్ దంపతులు పూజలు నిర్వహించారు. శుక్రవారం శ్రీకామేశ్వరి దేవి సహిత మహా నందీశ్వర స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆనవా యితీ ప్రకారం యాగశాలలో అర్చకులు కండువాకప్పి స్వామివార్ల ప్రసా దాలను అందజేసి, ఆశీర్వచనం చేశారు. ఆయన వెంట సీఐడీ ఎస్ఐ భరత్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్, కానిస్టేబుల్ సుధీర్, రామిరెడ్డిలు ఉన్నారు.

రాష్ట్ర మంత్రిని కలిసిన బాడీ బిల్డర్ హాజీ

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాలకు చెందిన హాజీ 65 కేజీల న్యాచురల్ బాడి బిల్డింగ్ విభాగంలో స్ట్రాంగ్ మాన్ 2024 నేపాల్ టైటిల్‌ను గెలిచి బంగారు పతకాన్ని, పవర్ లిఫ్టింగ్‌లో 65 కేజీల విభాగంలో మొత్తం 380 కేజీ లిఫ్ట్ చేసి బాంగారు పతకాన్ని, 65 కేజీల విభాగంలో రెండవ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించడం జరిగింది. మన దేశం తరఫున దేశ విదేశాల్లో ప్రతిభ కనబరచిన హాజీ నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌ఎండీ ఫిరోజ్‌ని కలవగా వారి సహకారంతో హైదరాబాదులో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కల్పించడం జరిగిందన్నారు. మంత్రి రాంప్రసాద్ రెడ్డి హాజీకి ప్రభుత్వం తరఫున నుండి ప్రోత్సాహం అందిస్తామని తెలిపి, అభినందించారు.

అన్నపూర్ణ దేవి అలంకరణలో వాసవీ మాతా

విశాలాంధ్ర- కోవెలకుంట్ల : పట్టణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం దేవి శరన్నవరాత్రులు పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో వెలిసిన అమ్మవారు అన్నపూర్ణ దేవి అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ యువజన అధ్యక్షుడు కర్నాటి అఖిలాష్, కర్నాటి సుబ్బరాయుడు, పట్నం చంద్ర, కాల్వ కార్తీక్ కుమార్, సముద్రాల సందీప్ పాల్గొన్నారు.

మందలించాడని తమ్ముడిని హత్య చేసిన అన్న

విశాలాంధ్ర - రుద్రవరం : మండలంలోని బి. నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కర్రెన్న అలియాస్ ఇసాక్ (40)ను అతని అన్న ఓబులేసు హత్య చేశాడు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో శిరివెళ్ల సీఐ వంశీ ధర్, ఎస్సై వరప్రసాద్ విలేకరుల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు తెలిపిన వివరాల మేరకు బి.నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మృతుని అన్న ఓబులేసు అనే వ్యక్తి తాగుడుకు బానిసై, అదే గ్రామానికి చెందిన సురేంద్ర అనే వ్యక్తి మోటార్ సైకిల్‌పై రోడ్డుపై వేగంగా ఎందుకు నడుపు తున్నావు అని అతనిపై దాడి చేసి గాయపరిచా రన్నారు. ఈ విషయంపై ఓబులేసు తండ్రి నడిపి ఓబన్న ఓబు లేసును మందలిస్తుండగా అతనిపై దాడి చేశార న్నారు. ఆ సమయంలో తమ్ముడు కర్రెన్న అడ్డురాగా అతను పదునైన కత్తితో చేతిపై పొ డవగా తీవ్రంగా గాయపడ్డారన్నారు. దీంతో అతన్ని చికిత్స నిమిత్తము నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడన్నారు. మృతుని భార్య కుమారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

హత్య కేసులో నిందితుడు అరెస్ట్ : తమ్ముడని హత్య చేసిన కేసులో ఓబులేసును అరెస్ట్ చేసినట్టు సిఐ వంశీధర్, ఎస్సై వరప్రసాద్ తెలిపారు. నిందితుడు స్థానిక పోలీస్ స్టేషన్ దగ్గర ఉండగా అతనిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు వారు తెలిపారు.

ప్రధాన రహదారిపై ఆగిన లోడ్ లారీ

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని తిమ్మానాయనిపేట గ్రామ సమీపంలోని పెద్ద చెరువు వద్ద రహదారిపై లోడు లారీ నిలిచిపోవడంతో రాకపోకలు స్తంభించిపోయాయి.ఒకే వరుస రహదారి కావడం, రహదారిపై నిలిచిపోయిన లారీకి ఇరువైపులా వెళ్లే విధంగా లేకపోవడంతో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు వరకు ఆర్టీసీ బస్సులు, ఇతర ప్రైవేటు వాహనాలు రాకపోకలు ఆగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడ్డారు. తిమ్మనాయుని పేట నుండి తాడపత్రి వైపు ఇనప సామాగ్రి లోడుతో వస్తున్న లారీ మార్గ మధ్యలో చెరువు కట్ట వద్ద మరమ్మతులకు గురై రహదారిపైనే ఆగిపోయింది. కోవెలకుంట్ల తాడపత్రి పట్టణాల మధ్య తిరిగి కోవెలకుంట్ల ఆర్టీసీ డిపో బస్సుల రాకపోకలు ఆగిపోవడంతో పండుగ సరుకులకు వెళ్లి ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దగ్గరి రహదారి కావడంతో ఆళ్లగడ్డ, జమ్మలమడుగు, గుత్తి,అనంతపురం వెళ్లే ప్రజలు కష్టాలు పడ్డారు. లారీకి మరమ్మతులు చేయడంతో సాయంత్రం నుండి యధాదంగా బస్సులు ఇతర ప్రైవేటు వాహనాలు రాకపోకలు సాగించాయి.

జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా ఆయుధ పూజ

విశాలాంధ్ర - నంద్యాల : జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆధ్వర్యంలో ఘనంగా ఆయుధ పూజ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పోలీసు కార్యలయం నందున్న అర్ముడు రిజర్వ్ విభాగం నందు దుర్గామాతకు అత్యంత భక్తి శ్రద్ధలతో జిల్లా ప్రజలు, పోలీసులు సుఖఃశాంతులతో ఉండాలని ఆకాంక్షిస్తూ జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ప్రత్యేక పూజలు చేశారు. ఆనవాయితీ ప్రకారం పోలీసు ఆయుధాగారంలోని పోలీసులు దైనందిన విధుల్లో వినియోగించే అన్నిరకాల ఆయుధాలకు, మోటారు ట్రాన్సుపోర్ట్ విభాగంలోని వివిధ రకాల వాహనాలకు ఎలాంటి ఆటంకాలు ఎదురు కాకూడదంటూ ప్రార్థిస్తూ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముందుగా జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ దుర్గా మాత ఆశీస్సులతో జిల్లా ప్రజలు, జిల్లా పోలీసులు సంతోషంగా జీవించాలని, జిల్లా పోలీసులకు తమ దైనందిన విధులు, సేవల్లో విజయాలు చేకూరాలని, ఆయుఃరారోగ్యాలతో ప్రజలతో మమేకమై పోలీసుశాఖ ప్రతిష్ట పెంపొందేలా పోలీసు విధులు ఉండాలని ఎస్పీ ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు, నంద్యాల సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్లు, జిల్లా సాయుధ పోలీస్ అధికారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో..

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, శనివారం 12, అక్టోబరు 2024

ప్రతి బాలిక తప్పకుండా చదువుకోవాలి

- ఆడపిల్లలను కాపాడుకోవడం మనందరి బాధ్యత
- కలెక్టర్ పి.రంజిత్ బాషా

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : సమాజంలో ప్రతి బాలిక చదువుకోవాలని, ఆడపిల్లల్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని కలెక్టర్ పి.రంజిత్ బాషా పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో సమగ్ర మహిళా శిశు అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ పి.రంజిత్ బాషా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం భేటీ బచావో బేటి పడావో అనే కార్యక్రమాన్ని ఉద్యమ స్ఫూర్తితో అమలు చేస్తోందని తెలిపారు. ఆడపిల్లలను రక్షించుకోవాలని, మంచి చదువులు చదివించాలన్నది ఈ కార్యక్రమం ఉద్దేశ్యమని పేర్కొన్నారు. మాతృ గర్భం నుంచి ఆడపిల్లలకు రక్షణ లేని పరిస్థితి నుంచీ ప్రతి దశలో వారిని కాపాడుకుంటూ, చదువుతో మంచి భవిష్యత్తును అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. సమాజంలో నేడు అనేక మంది మహిళలు ఉన్నత పదవుల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని, అలాగే మన దేశ రాష్ట్రపతి ఒక మహిళ కావడం గర్వకారణమని తెలిపారు.. అయితే ఇప్పటికీ మారుమూల ప్రాంతాల్లో, గిరిజన ప్రాంతాల్లో ఆడపిల్ల పట్ల కొంత వివక్ష ఉందని, అందువల్లనే బేటి బచావో బేటి పడావో పేరుతో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు.. శిశు గృహ, బాలసదన్, మిషన్ వాత్సల్య వంటి పథకాల ద్వారా తల్లిదండ్రులు లేని పిల్లలకు, అనాధ పిల్లలను సంరక్షించడంతో పాటు వారికి విద్యను అందించే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని వివరించారు.. ఆడపిల్లలు ఎవరైనా ఆపదలో ఉంటే 1098 కి ఫోన్ చేస్తే సహాయం అందుతుందన్నారు. అలాగే మహిళలు ఆపదలో ఉంటే 181కు,పోలీసుల సహాయం కోసం 100 కు, జిల్లా బాలల మరియు మహిళల రక్షణాధికారి 9440814461 కి ఫోన్ చేసి సహాయం పొందవచ్చునని పేర్కొన్నారు. అలాగే బాలికలు మహిళలు చట్టాల పట్ల పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. పిసిఎన్డిటి, బాల్యవివాహాల నిరోధక చట్టాలు ఎన్నో ఉన్నాయని, వీటి గురించి తెలుసుకుని వారి హక్కులను పరిరక్షించుకోవాలని సూచించారు. ఐసిడిఎస్ పిడి వెంకటలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం ఈరోజు అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. బాలికల సంరక్షణకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ నాసరరెడ్డి, డీఎస్పీ శ్రీనివాస ఆచారి, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది, బాలికలు పాల్గొన్నారు.

పీజీఆర్ఎస్ ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ రద్దు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఈ నెల 14 తేదీ పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాలు ఉన్న నేపథ్యంలో సోమవారం నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం కర్నూలు నగరం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియం లోనూ, డివిజన్ మరియు మండల కేంద్రాలలో నిర్వహించే "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" రద్దు చేస్తున్నందువల్ల, ఈ కార్యక్రమం కోసం జిల్లా ప్రజలు వ్యయ ప్రయాసల కోర్చి డివిజన్,మండల, జిల్లా కేంద్రాలకి రావద్దని కలెక్టర్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

విశాలాంధ్ర-కర్నూలు : రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప డిమాండ్ చేశారు. శుక్రవారం సీఆర్ భవన్‌లో సీపీఐ కర్నూలు రూరల్ మండల కార్యదర్శి బి.సురేంద్రయాదవ్ అధ్యక్షతన మండల కమిటి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు రైతు సంఘం మండల గౌరవాధ్యక్షులు సీ.మహేష్ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఈ ఏడాది రైతులు పండించిన మిరప, పత్తి పంటలకు గిట్టుబాటు ధరల లేదన్నారు.. వ్యవసాయం లాభసాటిగా లేకపోవడం వలన చాలామంది రైతులు వ్యవసాయానికి దూరమవుతున్నారని ప్రభుత్వం రైతులకు ఇస్తున్న సబ్సిడీలు పెంచాలన్నారు. పెద్ద,పెద్ద పెట్టుబడిదారులకు, పారిశ్రామిక వర్గాలకు లక్షల కోట్ల రూపాయల్లో సబ్సిడీలు ఇస్తున్న పాలకులు రైతులకు సబ్సిడీ ఇచ్చే విషయంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. కర్నూలు జిల్లాలో నకిలీ విత్తనాల వలన చాలామంది రైతులు నష్టపోతున్నారు. నకిలీ విత్తన వ్యాపారాన్ని అరికట్టడంలో వ్యవసాయ అధికారులు, పోలీస్ యంత్రాంగం పూర్తిగా విఫలమైందన్నారు. తక్షణమే ఈ నకిలీ విత్తనాలను అరికట్టి రైతులను రక్షించాలన్నారు. కేడీసీసీ బ్యాంకు ద్వారాపంట రుణాలు అధికారులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం మండల కార్యదర్శి బి.కృష్ణ నాయక్, రబియా, హరికృష్ణ, గురు, శ్రీరాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాలకు 507 దరఖాస్తులు ..

విశాలాంధ్ర, కోడుమూరు : 2024-26 సంవత్సరానికి గాను కోడుమూరు స్టేషన్ పరిధిలోని 14 మద్యం దుకాణాలకు ఇప్పటివరకు ఆఫ్లైన్, ఆన్‌లైన్‌తో కలిపి 507 మంది దరఖాస్తులు నమోదు చేసుకున్నారని కోడుమూరు ఎక్సైజ్ సీఐ ఎం మంజుల తెలిపారు. ఈ మేరకు ఆమె శుక్రవారం సాయంత్రం ఎక్సైజ్ కార్యాలయంలో మాట్లాడుతూ కోడుమూరు,గూడూరు, సి.బెళగల్ మండలాల పరిధిలో కోడుమూరులో ఐదు, గూడూరులో మూడు, సి.బెళగల్‌లో 2 దుకాణాలతో పాటు వెల్దుర్తి మండలంలో మూడు, క్రిష్ణగిరి మండలానికి ఒకటి చొప్పున మద్యం దుకాణాలను కేటాయించిందన్నారు. రూ.2లక్షల డిపాజిట్‌తో అప్లికేషన్ అందజేసేందుకు శుక్రవారం వరకు గడువు ఇచ్చారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం 11వ తేదీ సాయంత్రం ఏడు గంటల వరకు గడువు పొడిగించిందని తెలిపారు.

బన్నీ ఉత్సవంలో రక్తపాతం వద్దంటూ పోలీసుల ప్రచారం



విశాలాంధ్ర, హొళగుంద : దేవరగట్టు బన్నీ ఉత్సవాన్ని భక్తులు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎలాంటి రక్తపాతం లేకుండా కుటుంబాలు సంతోషంగా ఉండాలంటూ భారీ ఎత్తున పోలీసులు బ్యానర్లు కట్టి ప్రచారం చేపట్టారు. డిజిపి, కర్నూల్ రేంజ్ ఐజి, జిల్లా ఎస్పీ, పత్తికొండ డి.ఎస్.పి, సీఐ, ఎస్సై ఫోటోలు ఉన్న బ్యానర్లు కట్టి ప్రజలు ఎక్కువ గుమిగూడె స్థలాల వద్ద బ్యానర్లను కట్టారు. బన్నీ ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో, నియమ నిష్ఠలతో జరుపుకోవాలని డీఎస్పీ వెంకట్రామయ్య కోరారు. బన్నీ ఉత్సవానికి భారీ పోలీసు బందువస్తు ఏర్పాటు చేశారు అలాగే బేరికేట్లు, సున్నం మట్టిని ఆయాదారుల్లో వేశారు. ఆలూరుబిసులువాయి వస్తా నుండి ప్రధాన ద్వారం వచ్చే భక్తుల కోసం పోలీస్ కానిస్టేబుల్ గురు ప్రసాద్ శ్రమ దానం ద్వారా మట్టిని వేశారు అలాగే ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీస్ చెక్‌పోస్ట్ ఏర్పాటు చేశారు. వాహనాలు అడ్డదిడ్డంగా రాకుండా ఇనుప బారికేట్లు ఏర్పాటు చేశారు. బన్నీ ఉత్సవంలో ఎలాంటి రక్తపాతం జరగకుండా పోలీసులు అన్ని చర్యలు చేపట్టారు సిఐ శ్రీనివాస్ నాయక్, ఎస్సై బాల నరసింహులు తమ సిబ్బంది ద్వారా గ్రామాల్లో అవగాహన సదస్సులు, నాకాబంది, పోలీస్ దాడులు నిర్వహించారు

రూ.25వేల మొబైల్ అపహరణ

విశాలాంధ్ర-కర్నూలు సిటీ : స్థానిక సి.క్యాంప్ రైతు బజారులో దొంగలు రెచ్చిపోతున్నారు. మొబైల్ ఫోన్లతో పాటు జేబులకు చిల్లులు పెడుతున్నారు. తాజాగా శుక్రవారం నగరంలోని బండిమెట్టకు చెందిన నాగరాజు అనే వ్యక్తి కూరగాయల కోసం రైతు బజారుకు వచ్చాడు. పండుగ దినం కావడంతో విని యోగదారుల రద్దీ ఏర్పడింది. ఈ క్రమంలో గుర్తుతెలి యని వ్యక్తులు నాగరాజు వద్ద ఉన్న రూ.25 వేల సెల్ ఫోన్ కొట్టేశారు. రైతు బజారు నుండి బయటకు వచ్చిన తరువాత పరిశీలించుకోగా సెల్‌ఫోన్ చోరీ అయినట్లు గుర్తించాడు. ఎస్టేట్ అధికారికి ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా అందుబాటులో లేదని బాధితుడు తెలిపారు.

గోరంట్లలో కార్డన్ సెర్చ్.. తనిఖీలు



విశాలాంధ్ర, కోడుమూరు : మండలంలోని గోరంట్ల గ్రామంలో శుక్రవారం తెల్లవారు జామున ఎస్పీ ఆదేశాల మేరకు కోడుమూరు సిఐ తబ్రేజ్ ఆధ్వర్యంలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలోని రౌడీషీటర్లు, అనుమానితులు, అక్రమంగా మద్యం అమ్మేవారు తదితరుల ఇళ్లలో తనిఖీలు చేసి అందరికీ సీఐ తబ్రేజ్ కౌన్సిలింగ్ నిర్వహించారు. చెరుకులపాడు ఈశ్వరయ్య,చెరుకులపాడు మనోహర్‌ల ఇళ్ళలో అక్రమ మద్యం నిల్వలను గుర్తించినట్లు చెప్పారు. వీరిపై కేసు నమోదు చేశామన్నారు. కార్యక్రమంలో గూడూరు,సి బెలగల్ ఎస్సైలు హనుమంతయ్య, తిమ్మారెడ్డి, ఏఎస్ఐ సురేంద్ర, పోలీస్ సిబ్బంది రాముడు, పరమేష్, గణేష్, రాముడు, వీరన్న, జగదీష్, కేదార్నాథ్, భాస్కర్, కోడుమూరు సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

కేఈ సోదరులను కలిసిన సుబ్బారెడ్డి

విశాలాంధ్ర, డోన్ రూరల్: మాజీ ఉపముఖ్యంత్రి మంత్రి కే ఈ కృష్ణమూర్తి, కేయి ప్రతాప్‌ను రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ ధర్మారం మన్నె సుబ్బారెడ్డి హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారని డోన్ టిడిపి నేతలు తెలిపారు. సుబ్బారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని తనపై ఎంతో నమ్మకంతో రాష్ట్ర పదవిని అప్పగించారని ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా చూస్తానన్నారు. కేఈ బ్రదర్స్‌ను కలసిన వారిలో అలంకొండ నబి, మర్రి శ్రీరాములు, డోన్ పట్టణ టిడిపి సమన్వయ కమిటీ ఛైర్మన్ ఆలా మల్లికార్జున రెడ్డి ఉన్నారు.

ఆర్అండ్‌బి రోడ్డుకు ఎర్రమట్టితో తాత్కాలిక పనులు



విశాలాంధ్ర, నందవరం : నిత్యం రద్దీగా ఉండే ఎమ్మిగనూరు నుండి ముగతి, నందవరం, అయిజా ప్రధాన రహదారిలోని ముగతిలో గ్రామం ఆర్అండ్‌బి రోడ్లకు ఎర్రమట్టితో నియోజకవర్గ వైసీపీ బిసి సెల్ అధ్యక్షులు ముగతి సర్పంచ్ విరుపాక్షిరెడ్డి మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సమీపంలో ఆర్అండ్‌బీ రహదారి గుంతలు మయం అయినా ఆర్అండ్‌బి అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. దీంతో నందవరం, నాగలదిన్నె ఆయా గ్రామాల ప్రజలు, వాహనాలు తీవ్ర ఇబ్బంది లకు గురవుతున్నారని తెలుసుకొని సొంతంగా ట్రాక్టర్లతో గరుసు వేయించారు. తమకు ఇబ్బందులు లేకుండా చేసినందుకు వాహనదారులు, ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైసీపీ నేతలు రాఘవ రెడ్డి, తారక రాముడు, ముల్లా వలి, సుధాకర్‌రెడ్డి, సోమేశ్, సుభాష్, రాజు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

విశాలాంధ్ర బ్యూరో. కర్నూలు : అమ్మవారి ఆశీస్సులతో జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, కుటుంబ సభ్యులతో ఆనందంగా పండుగ జరుపుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టి.జి.భరత్, కలెక్టర్ ప్రజలకు విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ సందర్భంగా రాష్ట్రం, జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, ప్రతి కుటుంబానికి విజయాలు లభించాలని, ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని, సుభిక్షంగా ఉండాలని మంత్రి ఆకాంక్షించారు.

ఐదుగురిపై కేసు నమోదు

విశాలాంధ్ర-పెద్దకడబూరు : పెద్దకడబూరు గ్రామంలో బండలను ధ్వంసం చేసిన ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై శివరాములు విలేకరులకు తెలిపారు. గ్రామానికి చెందిన కురువ పార్వతమ్మ తన ఇంటి వద్ద ఉన్న ఖాళీ స్థలంలో బండలను పాతుకుందని తెలిపారు. అదే గ్రామానికి చెందిన సిరికి రాజు, విక్రమ్, రవి, గిరి, రామాంజిని తో పాటు కొంత మంది స్థలంలోకి అక్రమంగా ప్రవేశించి 5వేల రుపాయలు విలువ చేసే బండలను ధ్వంసం చేశారన్నారు. బాధితురాలు పార్వతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై వెల్లడించారు.

వైభవంగా...ముగిసిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

మహిషాసుర మర్ధిని అలంకరణలో వల్లెలాంబాదేవి

విశాలాంధ్ర : కోడుమూరు : కోడు మూరులో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని వల్లెలంబాదేవి, చౌడేశ్వరిదేవి, వాసవి కన్యకా పరమేశ్వరి, కాళికాదేవి, శ్రీతుల్జా భవాని, అంబా భవాని, శ్రీరాములమ్మ, లక్ష్మమ్మ,శ్రీ గంగా మాత, శ్రీ సుంకులమ్మ తదితర అమ్మవారి ఆలయాల్లో దేవి శరన్నవరాత్రుల కన్నుల పండువగా ఎంతో వేడుకగా జరిగాయి. ఆయా ఆలయాల నిర్వాహకులు రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలతో.. ప్రతిరోజు వివిధ రకాల పూల అలంకరణలతో మూలవిరాట్ అమ్మవారి విగ్రహాలకు అభిషేకం, కుంకుమార్చన వంటి పూజా కార్యక్రమాలు జరిపించారు. పట్టణ శివారులోని హంద్రీనది ఒడ్డున వెలసిన శ్రీ వల్లెలంబ దేవి ఆలయం వద్ద 9వ రోజు శుద్ధ నవమి శుక్రవారం పురస్కరించుకొని మ్మవారు శ్రీ మహిషాసుర మర్దిని దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పల్లకీసేవ నిర్వహించారు. మాలవీధిలోని కాలనీవాసులందరూ శక్తి మాత అమ్మవారిని ప్రతిష్ఠించి తొమ్మిది రోజుల పాటు ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. శనివారం విజయదశమి (దసరా)పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని అన్ని ఆలయాల్లో కొలువుదీరిన అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిస్తారు.

విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలి

పత్తికొండ సిపిఐ 1వ వార్డు సభ్యులు సురేంద్రకుమార్



విశాలాంధ్ర-పత్తికొండ: పట్టణంలోని 1వ వార్డు కర్నూలు రోడ్డులోని రాజీవ్ నగర్ కాలనీలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని సిపిఐ 1వ వార్డు సభ్యులు బి.సురేంద్రకుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం కాలనీవాసులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజీవ్‌నగర్ లో విద్యుత్ స్తంభాలు లేకపోవడం వలన రాత్రివేళల్లో విష సర్పాలు తిరుగుతున్నాయని కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో పలుమార్లు అధికారులను కలిసి విన్నవించినా సమస్యను పట్టించు కోలేదన్నారు. అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని, లేకుంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

పోలీస్ హెడ్‌క్వార్టర్‌లో వైభవంగా ఆయుధ పూజ ..

విశాలాంధ్ర-కర్నూలు క్రైమ్ : జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ జి.బిందుమాధవ్ శక్రవారం విజయదశమి శుభా కాంక్షలు తెలిపారు. ప్రతీ ఏటా ఆనవా యితీగా చేపట్టే ఆయుధ పూజను జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో ఎస్పీ దంపతులు నిర్వహించారు. పోలీసు ఆయుధగారంలో పోలీసులు వినియోగించే ప్రతీ ఆయుధాన్ని అలంకరించారు. దుర్గాదేవి చిత్రపటానికి, జమ్మిచెట్టుకు, పోలీసు వాహనాలకు పూజలు చేశారు. విజయాలకు చిహ్నామైన ఈ విజయదశమి అన్ని రంగాల్లో అందరికీ విజయం చేకూర్చాలని, సుఖ సంతోషాలతో ఆనందంగా దసరా పండుగను జరుపుకోవాలని ఎస్పీ జి.బిందుమాధవ్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో సదరన్ రీజియన్ హొంగార్డు కమాండెంట్ ఎం.మహేష్ కుమార్, కర్నూల్ డీఎస్పీ జె.బాబుప్రసాద్, ఎఆర్ డిఎస్పీ శ్రీని వాసరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ ప్రసాద్, ఆర్ఐలు నారాయణ, సోమశేఖర్ నాయక్, జావేద్, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపోలో ..

విశాలాంధ్ర, ఎమ్మిగనూరు : స్థానిక ఏపీఎస్ ఆర్టీసీ డిపో ప్రాంగణంలో ఉద్యోగస్తులు ఆయుధ పూజ నిర్వహించారు. డిపోలోని మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ వ్యవసాయ ఉపకరణాలు, యంత్రాలు, వాహనాలు, కంప్యూటర్లు ఇతర ప్రజల జీవితంలో అంతర్భాగమైన పరికరాలను అలంకరించి వారి పనిలో విజయం కోసం పూజ చేస్తారని తెలిపారు. ఈరోజున అమ్మవారు మహిషాసురుడిని అంతం చేసి మహిషాసుర మర్దినిగా నామాన్ని స్థిరం చేసుకుందని తెలిపారు. అలాగే తమ డిపోలో ఎలాంటి దుష్టశక్తి రాకుండా ఉండుటకు ఎమ్మిగనూరు డిపో బస్సులు ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించేందుకు డిపో అభివృద్ధి చెంది లాభాల బాటలో రావాలని దుర్గా మాతను పూజించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో గంగన్న, మహేశ్వరరెడ్డి, కే.కే, ప్రసాద్, శరణప్ప, ఎంఎల్.రెడ్డి, సురేష్‌బాబు, బజారప్ప, నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ కార్యదర్శి ముస్తాక్ అహ్మద్, సహాయ కార్యదర్శి మదార్ సాబ్ పాల్గొన్నారు.

హొళగుంద మండలంలో..

విశాలాంధ్ర-హొళగుంద: మండలంలో ప్రజలు శుక్రవారం ఆయుధ పూజ భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. రైతులు వ్యవసాయ పనులో ఉపయోగించే పనిముట్లకు, భూదేవికి పూజలు చేశారు. పోలీస్‌స్టేషన్లో ఎస్సై బాల నరసింహులు ఆధ్వర్యంలో ఆయుధ చేశారు. మాజీ సర్పంచ్ రాజా పంపనగౌడ ఇంటిలో పూజార్లు ఆయుధ పూజ చేసి ఇంట్లోని వ్యవసాయ పరికరాలకు, వాహనాలకు, ఆయుధాలకు పూజలు చేశారు. అలాగే స్థానిక దేవమ్మ ఆలయం, గజ్జెహళ్లి, వందవాగలిలో దేవి పారాయణ పఠించారు

సి.బెళగల్ స్టేషన్లో

విశాలాంధ్ర, సి.బెళగల్ .. సి.బెళగల్ పోలీస్ స్టేషన్లో ఎస్సై తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ఆయుధ పూజను ఘనంగా నిర్వహించారు. దుర్గా మాతకు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయదశమి సందర్భంగా ఆనవాయితీ ప్రకారం పోలీసు ఆయుధాగారంలోని ఆయుధా లకు పూజలు నిర్వహించారు.ఎస్సై ఎం.తిమ్మారెడ్డి మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

'ఆదివాసీ హత్యాకాండ రాజ్యాంగ, మానవ హక్కుల వ్యతిరేకం'



విశాలాంధ్ర, కర్నూలు : ఈ నెల 4వ తేదీన ఛత్తీస్‌ఘడ్‌లోని 'అబుజ్‌మాడ్-నారాయణపూర్' ఎన్‌కౌంటర్ సంఘటనకు నిరసనగా 'ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక 'ఆధ్వర్యంలో నేడు కర్నూల్‌లోని ప్రగతి శీల మహిళా సంఘం భవనంలో విలేఖరుల సమావేశం జరిగింది. వేదిక జిల్లా కన్వీనర్ అల్లా బకష్ అధ్యక్షత వహించిన ఈ విలేఖరుల సమావేశంలో వివిధ సంఘాల నాయకులు పాల్గొని, మాట్లాడారు. ముందుగా విరసం బాధ్యులు పాణి మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీల చేతుల్లో కీలుబొమ్మగా ఉంటున్న బీజేపీ ప్రభుత్వాలు అటవీ సంపదలను దోపిడీ చేయడానికే అక్కడ వున్న ఆదివాసీలపై యుద్ధం చేస్తున్నాయన్నారు. అడవులను నిర్మూలించడానికి, అడవుల్లో నివసిస్తూ వున్న ఆదివాసీలను ఏరివేయడానికి, ఆ ప్రాంతంలో వారికి మద్దతుగా వున్న మావోయిస్టు ఉద్యమాన్ని అణిచివేయడానికి కేంద్ర ప్రభుత్వం, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరిట దారుణమైన హత్యాకాండను జరుపుతున్నాయని, ఈ చర్యలు రాజ్యాంగ విరుద్ధమైనవని, ప్రభుత్వాలు జరుపుతున్న ఈ హత్యా కాండలను మైదానం ప్రాంత సమాజం, బుద్ధిజీవులు ఖండించాలని పిలుపునిచ్చారు. రైతు కూలీ సంఘం నాయకులు సుంకన్న, ప్రజాస్వామ్య సంఘాల ఐక్య వేదిక నాయకులు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అటవీప్రాంతంలో అపారమైన ఖనిజ సంపదను కొల్లగొట్టడానికి, అక్కడ నివసిస్తూ వున్న ఆదివాసీలను నిర్మూలిస్తున్నారని ఈ సంవత్సరం జనవరి నుండి ఇంతవరకు 300 మంది ఆదివాసీలను అందులోనూ ఎక్కువ భాగం మహిళ లను చంపివేస్తూ మావోయిస్టులనీ ముద్ర వేస్తువేస్తున్నారని, తక్షణమే సైన్యం ఆదివాసీలపై చేస్తున్న హంతక దాడులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అలాగే తెల్తులి - నెండూరు ఘటనతో సహా గత జనవరి 2024 నుండి జరిగిన అన్ని ఎదురు కాల్పుల ఘటనలపై న్యాయ విచారణ జరిపించాలని, ఆదివాసులను, అడవిని, పర్యావరణాన్ని దెబ్బతీస్తున్న అభివృద్ధి నమూనాను ప్రభుత్వం విడనాడాలని, ఆదివాసీలను నిర్మూలించడానికి చేపట్టిన "ఆపరేషన్ కగార్"ను నిలిపి వేయాలని డిమాండ్ చేస్తున్నామని, ఎదురుకాల్పుల ఘటనలన్నింటిపై నిజనిర్ధారణకు ఎటువంటి ఆటంకాలు కల్పించకుండా సాగనివ్వాలని కోరారు.

సమావేశంలో విరసం నాగేశ్వరచారి, కేవీపీఎస్ బాధ్యులు సుబ్బారాయుడు, సీపీఐ పార్టీ తరుపున రామకృష్ణ రెడ్డి, డీటీఎఫ్ రత్నం ఏసేపు, ఎస్‌డీపీఐ తరుపున చాంద్ రాయలసీమ విద్యావంతుల వేదిక నుండి భాస్కర్ రెడ్డి, ప్రజా పరిరక్షణ సమితి తరుపున రవి కుమార్ ఏపీసీఎల్‌సీ మాజీ కార్యదర్శి రాజసాగర్ పాల్గొన్నారు.

భారత రతనుడి రాత్నం ఆగిపోయింది..

రతన్ టాటాకు ఘన నివాళులు

విశాలాంధ్ర, ఎమ్మిగనూరు టౌన్ : స్నేహశీలత్వం మూగబోయింది. కార్పొరేట్ సేవా రంగం ఒక పితామహుణ్ణి కోల్పోయింది. కట్టె కాలే దాకా నిలువెత్తు నిండిన మన భారత రత్నమైన రతనుడి రాట్నం ఆగిపోయింది. గత రెండున్నర దశాబ్దాలకిపైగా సేవే మార్గంగా వేదాస్ స్వచ్ఛంద సంస్థలు అనేక రాష్ట్రాల్లో నిరాడంబరంగా చేస్తున్న సేవల్లో భాగంగా వేదాస్ డైరెక్టరు సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక సోమప్ప సర్కిల్ లో రతన్ టాటాకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వేదాస్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ టాటా తన సంపాదనలో 67 శాతం సమాజానికి ఉచితంగా ఇచ్చిన మానవ సుద్రూపి అని కొనియాడారు. అలాగే కార్పొరేట్ సామాజిక రంగం ఒక విప్లవ పితామహుడిని కోల్పోయిందని అభిప్రాయపడ్డారు. పేదవాడి కలగా వున్న కారును కేవలం లక్ష రూపాయల్లోనే నానో కారుగా తెచ్చిన ఘనత కేవలం ఒక్క టాటాకు మాత్రమే దక్కుతుందన్నారు. అన్ని కార్పొరేట్ సంస్థలు ఇలాగే సామాజిక సేవను ఒక బాధ్యతగా భావిస్తే పేదరికం లేని సమాజాన్ని చూడొచ్చని రతన్ టాటా సేవలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాప్ నెట్ ఛైర్మెన్ మాచాని వెంకటేష్, ఎంపీపీ కేశన్న, ప్రియా స్వచ్ఛంద సంస్థ ఛైర్మెన్ షఫీవుల్లా, హై కోర్ట్ అడ్వకేట్ కాకర్ల చంద్ర శేఖర్, ఎల్ఐసి అసోసియేషన్ ప్రెసిడెంట్ మరియు వేదాస్ అధ్యక్షులు ఎస్. ప్రభాకర్, సోమేశ్, సినిమా డిస్ట్రిబ్యూటర్ భరత్ సాగర్, సందీప్ కుమార్ మరియు నజీర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీవో అధికారులామని దోపిడీకి ప్రయత్నించిన నిందితుల అరెస్ట్



విశాలాంధ్ర -ఆదోని క్రైమ్ : ఆర్టీవో అధికారులమని లారీలను ఆపి దోపిడీలకు ప్రయత్నించిన ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్ తరలించడం జరిగిందని ఆదోని వన్ టౌన్ సిఐ శ్రీరామ్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేరళ రాష్ట్రానికి చెందిన లారీ డ్రైవర్ సుభీష్, క్లీనర్ వినోద్ కేఏ 01ఏజే 9676 రిజిస్ట్రేషన్ గల లారీలో తాండూర్ నుండి నాపరాయిని లోడ్ చేసుకొని తిరిగి వెళుతుండగా ఆదోని పట్టణంలోని కొత్త బ్రిడ్జి దగ్గర ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు రోడ్డుపై నిలబడి సదరు లారీని ఆపి తాళాలు తీసుకుని ఆర్టీవో అధికారులమని రికార్డులు తనిఖీ చేసి వారిని బెదిరించారు. లారీలో ఉన్న లోడ్ ను తనిఖీ చేయాలని లారీ తో పాటు లారీలో ఉన్న సరుకులు ఇలాగే వదిలేయాలంటే రూ. లక్ష ఫోన్ పే చేయాలని డిమాండ్ చేయగా, మా వద్ద అంత డబ్బు లేదని క్లీనర్ వినోద్ అనడంతో సెల్ ఫోను తీసుకొని నేలపై వేసి కొట్టి డ్రైవర్ తో పాటు క్లీనర్ పై దౌర్జన్యంగా చెంపల మీద, మెడ మీద కొడుతుండగా ముద్దాయిల నుండి కాపాడుకునేందుకు వారిద్దరూ గట్టిగా కేకలు వేయడంతో ఆ రోడ్డులో వెళ్లే వ్యక్తులు లారీ వద్దకు రావడంతో ముద్దాయిలు ఇరువురు పరారయ్యారు. బాధితులు ఇచ్చిన ఫిరాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయగా ఆదోని పట్టణం అంబేద్కర్ నగర్ కు చెందిన మాల అశోక్ కుమార్, పొట్లపాడు వీరేష్ ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు రుజువు కావడంతో పట్టణంలోని తిమ్మారెడ్డి బస్టాండ్ వద్ద ముద్దాయిలను అదుపులో తీసుకొని అరెస్టు చేసి కేసు నమోదు చేయడం జరిగిందని వన్టౌన్ సిఐ శ్రీరామ్ తెలిపారు. ఆర్టీవో అధికారులమని బెదిరింపులకు పాల్పడి అక్రమార్జన చేసిన ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేసి ఏడు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి వారిని రిమాండ్ చేయడం జరిగిందని సీఐ తెలిపారు.

ముందస్తు చికిత్సలతో ఆర్థరైటీస్‌కు ఉపసమనం

నేడు ప్రపంచ ఆర్థరైటిస్ డే కీళ్ళనొప్పుల దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : రుమాటిక్, మస్క్యులోస్కెలెటల్ వ్యాధుల గురించి అవగాహన పెంచడానికి ప్రపంచ ఆర్థరైటిస్ డే ప్రతి సంవత్సరం అక్టోబర్ 12న జరుపుకుంటామని కీళ్ళవ్యాధి ప్రత్యేక నిపుణులు ఎండీ డాక్టర్ సృజన తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా వృద్ధులలో వైకల్యానికి ఆర్థరైటిస్ ఒక ముఖ్యమైన కారణమన్నారు. ఆస్టియో ఆర్థరైటిస్ అనేది రెండవ అత్యంత సుపరిచితమైన రుమటోలాజిక్ సమస్య మరియు సాధారణ కీళ్ల వ్యాధి అన్నారు. భారతదేశంలో 22% నుండి 39% వరకు ఉంది. పురుషుల కంటే మహిళలు ఏటకి ఎక్కువ హాని కలిగి ఉంటారన్నారు. ఆర్థరైటిస్ అంటే ఒకటి లేదా అంతకంటే ఎక్కువ కీళ్లలో వాపు, సున్నితత్వం, వాపును కలిగించే తీవ్రమైన వైద్య పరిస్థితి. ప్రాథమిక లక్షణాలు కీళ్ల నొప్పులు మరియు దృఢత్వంగా ఉంటాయన్నారు. ఇవి సాధారణంగా వయస్సుతో మరింత తీవ్రమవుతాయని, ఆర్థరైటిస్‌కు చికిత్స లేదని చికిత్స లక్షణాలను తగ్గించడం మరియు ఉమ్మడి కార్యాచరణను మెరుగుపరచడమే అన్నారు. ఆర్థరైటిస్ అనేది భుజాలు మినహా మోకాలు, తుంటి, వెన్నెముక మరియు చేతులు ఎక్కువగా ప్రభావితమయ్యే దన్నారు. వ్యాయామం లేకపోవడం వంటి ప్రమాద కారకాలతో వ్యాధి సంబంధం కలిగి ఉంటుంది, స్థూలకాయం, జన్యుపరమైన కారకాలు, ఎముక సాంద్రత, గాయం, వృత్తిపరమైన గాయం, లింగం. సకాలంలో వైద్య జోక్యంతో, రోగులు సౌకర్యవంతమైన జీవితాన్ని గడపవచ్చారు.

ఆర్థరైటిస్ కోసం నివారణ చిట్కాలు... ఆర్థరైటిస్‌ను నివారించడానికి ఖచ్చితమైన మార్గం లేదని, అయినప్పటికీ, పరిస్థితిని నివారించడానికి నిర్దిష్ట చర్యలు లేదా జాగ్రత్తలు తీసుకువాల్సి ఉంటుందన్నారు. ముందస్తుగా గుర్తించి చికిత్స చేయడం వలన కీళ్ల నష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చు.పోషకమైన, సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా ఆదర్శవంతమైన శరీర బరువును తగ్గించుకోవడం వలన ఉపశమనం కలుగుతుందన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల కీళ్ల చుట్టూ ఉండే కండరాలు బలోపేతం అవుతాయని, ఎముకలలో కాల్షియం నిక్షేపణను పెంచుతాయి. శారీరక శ్రమ నొప్పిని తగ్గిస్తుంది, పనితీరును మెరుగుపరుస్తుందన్నారు..

మద్యపానం, ధూమపానంకు దూరంగా ఉండాలని ఇవి ఎముకలు, కండరాలు మరియు కీళ్లను దెబ్బతీస్తాయన్నారు.సరైన చికిత్స మరియు సంరక్షణతో, సంతోషకరమైన, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చన్నారు.

యువగళంలో ఇచ్చిన హామీ నెరవేర్చండి...!



విశాలాంధ్ర, మిడుతూరు-: నియోజవర్గంలో నారా లోకేష్ యువగళం పాదయాత్ర 1200 కిలోమీటర్ల మైలురాయి దాటిన సందర్భంగా మిడుతూరు మండలానికి ఎత్తిపోతల పథకం మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని హామీని నెరవేర్చండి అంటూ ఎమ్మెల్యే గిత్త జయసూర్య , మిడుతూరు మండల సీనియర్ టిడిపి నాయకులు చెరుకు చెర్ల గుండం సర్వోత్తమ్ రెడ్డి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కోరారు .ఎన్నికల సమయంలో నియోజకవర్గ సమస్యలపై ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నందికొట్కూరు నియోజకవర్గం శాసనసభ్యులు గిత్త జయ సూర్య శుక్రవారం రాష్ట్ర విద్యాశాఖ మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ను కోరారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో ని మంత్రి లోకేష్ కార్యాలయంలో ఎమ్మెల్యే గిత్త జయ సూర్య టిడిపి మండల కన్వీనర్ పలుచాని మహేశ్వర్ రెడ్డి, గుండం సర్వోత్తమ రెడ్డి, ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఇచ్చిన వాగ్దా నాలు నెరవేర్చాలని కోరినట్లు తెలిపారు.శ్రీశైలం ప్రాజెక్టులో సర్వం కోల్పోయిన నీటి ముంపు నిరుద్యోగులకు రెండో జాబితాలో అర్హులైన వారికి ఉద్యోగాలు ఇవ్వాలని,రాష్ట్రం విడిపోయిన తర్వాత సరస్వతి దేవి ఆలయం తెలంగాణ లోని బాసరలో ఉందని ఆంధ్ర ప్రదేశ్ లోని కొలనుభారతి లోని సరస్వతి దేవి ఆలయాన్ని బాసర తరహాలో తీర్చిదిద్దాలని, నందికొట్కూరు పట్టణానికి అలగనూరు రిజర్వాయర్ నుండి రూ 120 కోట్ల తో చేపట్టిన మంచినీటిని అందించే పథకాన్ని పునరుద్ధరించి పథకం పనులను పూర్తిచేసి మంచినీటిని అందించాలని కోరారు. అలాగే అలగనూరు రిజర్వాయర్ కు పడ్డ గండిని పూడ్చివేసేందుకు నిధులను మంజూరు చేయాలని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. మిడుతూరు, మల్యాల ఎత్తిపోతల పథకాలను మంజూరు చేసి రైతులకు సాగునీరు అందించాలని కోరారు. దీనికి స్పందించిన మంత్రి లోకేష్ ఆయా శాఖల మంత్రులను తక్షణమే కలిసి పనులు చేయించుకోవాలని తమ కార్యాలయం నుండి కూడా సిఫారసు చేస్తానని తెలిపారున్నారు. మంత్రి లోకేష్‌తో మిడుతూరు, పగిడ్యాల పార్టీ మండల నాయకులు చెరుకు చెర్ల సర్వోత్తమ రెడ్డి, పలుచాని మహేశ్వర్ రెడ్డి లు కలిశారు.

జాతీయ స్థాయి క్రీడాకారులకు నంద్యాల మహిళా వైద్యుల ఆర్థిక సహకారం

విశాలాంధ్ర -నంద్యాల : ఈ నెల 14వ తేదీ నుండి గోవా రాష్ట్రంలోని వాస్కోడిగామా రవీంద్రభవన్‌లో నిర్వహించనున్న జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొంటున్న నంద్యాల పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులకు ఐఎంఏ నంద్యాల మహిళా వైద్యులు శుక్రవారం ఆర్థిక సహకారం అందజేశారు. ఐఎంఏ నంద్యాల మిషన్ పింక్ హెల్త్ విభాగం ఆధ్వర్యంలో రాష్ట్ర మిషన్ పింక్ హెల్త్ కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య, నంద్యాల మిషన్ పింక్ హెల్త్ విభాగం అధ్యక్షురాలు డాక్టర్ నెరవాటి అరుణకుమారిల నిర్వహణలో స్థానిక ఐఎంఏ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో రాష్ట్ర జట్టు తరపున పాల్గొంటున్న నంద్యాల క్రీడాకారులు పల్లవి, మహేష్, నరసింహ లకు పదివేల రూపాయల ఆర్థిక సహకారం అందించారు. ఐఎంఏ జాతీయ వర్కింగ్ కమిటీ సభ్యులు, రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, నంద్యాల ఐఎంఏ అధ్యక్షురాలు, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ వసుధ రాణి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ ఐఎంఏ చేస్తున్న వివిధ సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా ఈరోజు రాష్ట్రం తరఫున పాల్గొంటున్న క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఈ సహకారం అందజేశామన్నారు. డాక్టర్ లక్ష్మీ సౌజన్య మాట్లాడుతూ జాతీయ స్థాయి పోటీలలో ప్రతిభ చూపి పతకాలు సాధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దేశంలో కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మిషన్ పింక్ హెల్త్ కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య, ఐఎంఏ నంద్యాల ఉపాధ్యక్షురాలు డాక్టర్ మాధవి, మిషన్ పింక్ హెల్త్ విభాగం గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ నాగమణి, అధ్యక్షురాలు డాక్టర్ అరుణకుమారి, మహిళా విభాగం గౌరవాధ్యక్షురాలు డాక్టర్ నర్మద, పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులు పల్లవి, మహేష్, నరసింహ పాల్గొన్నారు.

మహిషాసురమర్థినీ దేవిగా నేడు దుర్గమ్మ దర్శనం

విశాలాంధ్ర - నంద్యాల : పట్టణం పద్మావతి నగర్‌లో ఉన్న శ్రీశ్రీశ్రీ జంబులా పరమేశ్వరి దేవాలయం నందు బేడ బుడగ జంగాల పెద్దలు, దేవస్థానం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దేవీ నవరాత్రుల సందర్భంగా అన్నదాన కార్యక్రమము ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి రాష్ట్ర యువనాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా 9వ రోజైన శుక్రవారం (ఆశ్వయుజ శుద్ధ నవమి) నాడు కొలువైన జగన్మాత కనకదుర్గమ్మ శ్రీ మహిషాసురమర్థినీ దేవిగా దర్శనమిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పుర ప్రముఖులు, బేడ బుడగ జంగాల పెద్దల పాల్గొన్నారు.

దసరా ఉత్సవాల్లో పాల్గొన్న భూమా

విశాలాంధ్ర-చాగలమర్రి .. చాగలమర్రి పట్టణం లోని శ్రీ చెన్నకేశవ ఆలయం,అమ్మవారిశాలలో దసరా నవరాత్రుల ఉత్సవాల పూజల్లో ఆళ్ళగడ్డ నియోజకవర్గ తెలుగు యువత నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి శుక్రవారం రాత్రి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భూమాకు వేద పండితులు,ఆలయాల అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి,లక్ష్మణ్ బాబుల ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు ప్రత్యేక పూజలు నిర్వహించిన భూమాకు వేద పండితులు ఆశీర్వచనాలో తీర్థప్రసాదాలు అందజేసారు.అనంతరం ఘనంగా సన్మానించారు.కార్యక్రమం లో ఆలయాల కమిటీ సభ్యులు,టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు అన్సర్‌భాష,టిడిపి నాయకులు మండల కన్వీనర్ లాయర్ నరసింహా రెడ్డి, టిఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహులు,కొలిమి హుసేన్ వలి,షరీఫ్,నమీద్దీన్,సల్లా నాగరాజు,జెట్టి నాగరాజు,టిఎస్ఎల్ పుల్లయ్య,ప్రతాప్‌రెడ్డి, రామ సుబ్బయ్య యాదవ్,సుంకు జనార్ధన్,తొమ్మండ్రు మల్లికార్జున, సుబ్బారావు, రమేష్, నవతప్రసాద్,భాస్కర రెడ్డి,కేఆర్‌కే రవి, పాల్గొన్నారు

చిన్నారికి వైద్యం చేయిస్తానని ఎమ్మెల్యే హామీ

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : పట్టణంలోని గంగమ్మ వీధికి చెందిన దస్తగిరమ్మ, నరసింహ దంపతులకు ఏడు సంవత్సరాల కుమార్తె మోక్షిత పుట్టినప్పుడు నుండి అంతుచిక్కని చర్మ వ్యాధితో బాధపడుతుంది. రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబం కావడంతో పాపకు వైద్యం చేయించలేని స్థితిలో తల్లిదండ్రులు చిన్నారిని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ వద్దకు తీసుకెళ్లారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితి చూసి చలించిపోయిన ఎమ్మెల్యే అఖిలప్రియ పాపకు కార్పొరేట్ వైద్యం చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. దసరా పండగ అనంతరం తనను వచ్చి కలిస్తే హైదరాబాద్లోని కార్పొరేట్ వైద్యశాలలో చికిత్స చేపిస్తామని హామీ ఇచ్చారు. పెన్షన్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కమిషనర్ వెంకటరామిరెడ్డిని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా మోక్షిత తల్లిదండ్రులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీ రాజరాజేశ్వరి దేవిగా కాళికామాత అమ్మవారు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని విశ్వరూప నగర్ కాళికామాత ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఆలయ కమిటీ అధ్యక్షుడు, ప్రముఖ శిల్పి దురుగడ్డ రవీంద్ర చారి, మహిళా కమిటీ అధ్యక్షురాలు దురుగడ్డ అనురాధ, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి. తొమ్మిదవ రోజు శుక్రవారం శ్రీ రాజరాజేశ్వరీ దేవి అలంకారంలో కాళికామాత అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం సుప్రభాతం అభిషేకము అనంతరం ప్రధాన అర్చకులు చంద్రశేఖర ఆచారి అమ్మవారి ని పట్టు వస్త్రాలు, ఆభరణాలు వివిధ రకాల పుష్పాల చేత రాజరాజేశ్వరి దేవిగా అలంకరించారు. రాజరాజేశ్వరి దేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

రెడ్డి కార్పోరేషన్ ఛైర్మెన్‌ను ప్రభుత్వం నియమించాలి

- రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ జయ భారత్ రెడ్డి

విశాలాంధ్ర - నంద్యాల : రాష్ట్రంలో రెడ్డి సామాజికవర్గ సంక్షేమం కోసం రెడ్డి కార్పోరేషన్ చైర్మన్ ను నియమించి నిధులు కేటాయించాలని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ ఇడమకంటి జయ భారత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 70 లక్షలకు పైగా ఉన్న రెడ్డి సామాజికవర్గంలో 80 శాతం మంది పేద, మధ్య తరగతి వారే ఉన్నారని, రెడ్డి రైతులకు సబ్సిడీలో ట్రాక్టర్లు, వ్యవసాయ యంత్రాలు, వ్యవసాయ పరికరాలు తదితర వాటిని ఇవ్వాలన్నారు. స్వయం ఉపాధి సహాయక రంగాలలో చేయూత, రెడ్లకు రక్షణ నిధి ఏర్పాటు చేయాలని, ప్రమాదవశాత్తు రెడ్డి రైతు మరణిస్తే రూ.10 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలన్నారు. విదేశీ విద్యకు వెళ్లే పేద, మధ్య తరగతి రెడ్డి విద్యార్థులకు రూ.20 లక్షలు విదేశీ విద్యానిధి ఇవ్వాలన్నారు.

కర్నూలు జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

విశాలాంధ్ర జిల్లా పరిషత్ కర్నూల్

కర్నూలు జిల్లా ప్రజలకు, కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు మరియు కాంగ్రెస్ అభిమానులకు మాజీ ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు పాలకమండలి మాజీ సభ్యులు, కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పి మురళీకృష్ణ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. హిందువులకు దసరా పండుగ ముఖ్యమైన పండుగ అని భక్తులు దుర్గామాతకు తొమ్మిది రోజులు (నవరాత్రులు) పూజలతో ఎంతో భక్తి శ్రద్ధలతో నియమనిష్టలతో పూజలు చేసి పదో రోజు విజయదశమి పండుగను కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకొని దుర్గామాత కృపకు పాత్రులు కాగలరని పి మురళీకృష్ణ ఆకాంక్షించారు.

ఘనంగా ఆయుధ పూజ...

విశాలాంధ్ర-పత్తికొండ : నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ పోలీస్‌స్టేషన్‌లో విజయదశమిని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ట్రైన్ డిఎస్పి ఉషశ్రీ, అర్బన్ సీఐ జయన్న ఆయుధ పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధానికి ఎంతో శక్తి కలిగి ఉంటుందన్నారు. విజయం చేకూర్చే విజయదశమి పర్వదినాన్ని పురస్కారించుకొని డివిజన్ కేంద్రంలో ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని,పోలీసుల గౌరవం,కీర్తిప్రతిష్టలు పెంపొందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్లు గోపాల్, వెంకటేశ్వర్లు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో ..

విశాలాంధ్ర బనగానపల్లె: బనగానపల్లె సర్కిల్ పరిధిలోని నందివర్గం పోలీస్ స్టేషన్ లో ఆయుధ పూజ కార్యక్రమం నిర్వహించారు .బనగానపల్లి రూరల్ సీఐ మంజునాథ్ రెడ్డి , నందివర్గం ఎస్ఐ వెంకటసుబ్బయ్య మరియు నందివర్గం పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. సీఐ మంజునాథరెడ్డి మాట్లాడుతూ విజయదశమినాడు ఆయుధపూజ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది తెలిపారు.

ఆళ్లగడ్డ స్టేషన్‌లో

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : పట్టణ పోలీస్‌స్టేషన్లో సిఐ చిరంజీవి ఆధ్వర్యంలో ఆయుధ పూజ చేశారు. ముందుగా స్టేషన్లో పురోహితులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు ప్రశాంతంగా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి అన్నారు. ప్రతి ఒక్కరూ పోలీసులతో స్నేహభావంగా మెలగాలి అన్నారు. సిఐ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు..

నేడు కటిక చీకట్లో కర్రల సమరం...!?

- దేవరగట్టులో సాంప్రదాయ వేడుక మాటున.. అనాగరిక చర్య
- జైత్రయాత్రలో..భద్రత వలయాన్ని ఛేదిస్తున్న భక్తులు
- దేవరగట్టులో మాళమల్లేశ్వర స్వామి బన్నీ ఉత్సవం
- దశమి రోజున దేవరగట్టులో జరిగే అనాగరిక వేడుకని విమర్శలు
- కాళరాత్రిలో కర్రల సమరానికి సిద్ధమౌతున్న దేవరగట్టు

విశాలాంధ్ర - ఆలూరు: దేవరగట్టు మాళ సహిత మల్లేశ్వర స్వామి బన్నీ ఉత్సవం చూసే వారికి అది ఒళ్ళు గగుర్పొడిచే కర్రల సంబరం కాళరాత్రిన జరిగే ఓ ఆచారం. కానీ అది పాటించే మూడు గ్రామాల ప్రజలకు మాత్రమే అది కఠోర దీక్ష. ఓ అమావాస్య నడిరేయి, చిమ్మ చీకట్లో సాక్షిగా బాసులు చేసుకుని, ఒకే మాటగా, ఒకే బాటగా సాగిపోయే నెల రోజుల పవిత్ర ఆధ్యాత్మిక ఉత్సవం. పాలబాసులు మొదలు..మాళ మల్లేశ్వర బన్నీ ఉత్సవం ముగిసేవరకు నెరణికి, నెరణికి తాండ, కొత్తపేట గ్రామాల్లోని ఏ ఒక్కరూ మద్యం తాగారు,మాంసం ముట్టరు,దాంపత్య జీవినానికి దూరంగా ఉంటారు. ఆసక్తి కలిగించే ఈ ఆచారం.. త్రేతయుగం నుంచి వస్తుందని గ్రామస్తులు చెబుతారు. ఈ ఉత్సవాల్లో తెలుగు రాష్ట్రాల దేవదాశీలు నృత్యం చేస్తూ, గొరువయ్యలు రక్త తర్పణం చేస్తారు. బలమైన ఇనుపు గొలుసును ఒక్కరే అలవోకగా తెంచేస్తూ.. 25 కిలోమీటర్లు కాలినడకన అడవి మార్గంలో.. నడిరేయి పయనిస్తారు. ఆ సమయంలో రక్షణ కోసం మాత్రమే కర్రలు,ఆయుధాలు చేత బూనుతారు.. దేవరగట్టు బన్నీ ఉత్సవం వెనక ఉన్న ఆసక్తికర, ఆధ్యాత్మిక, పౌరాణిక నేపథ్యంలో ఉన్న ప్రత్యేక కథనం..!!

ఇది దేవరగట్టు కర్రల సంబరం వెనుక ఉన్న కథ. మూడు గ్రామాల ఒకే తాటిపై, ఒకే మాటపై తరతరాలుగా ఆచరిస్తున్న సాంప్రదాయం వెనుక ఆధ్యాత్మికత, దేవరగట్టు పేరు వినగానే అందరికీ గుర్తుకు వచ్చేది విజయదశమి (దసరా) రోజున జరిగే కర్రల సమరమే.. ఇది అనాగరిక చర్య అని కొందరు విమర్శిస్తున్న..ఇందులో హింసకు తావులేదని తామంతా కలిసిమెలిసి జరుపుకునే ఓ పండుగ మాత్రమే అని ప్రజలు చెపుతారు. నెరనణికి, నెరణికి తాండ, కొత్తపేట, ప్రజలను కదిపితే ఎన్నో ఆసక్తికర విషయాలు, విస్తుగొలిపే అంశాలు నెమరేసుకున్నారు. ఎంతో నిష్ఠంగా, కఠోర దీక్షతో ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. బన్నీ ఉత్సవాలు నిర్వహించడానికి నెల రోజులు ముందు నుండే మాంసం,మద్యం, దాంపత్య జీవనానికి దూరంగా ఉంటారు.

ఆలూరు నియోజకవర్గం కేంద్రానికి 15 కిలోమీటర్ల దూరంలో ఉంది మాళ మల్లేశ్వర స్వామి ఆలయం. ఆలూరు నియోజకవర్గం లోని హెూలగుంద మండల పరిధిలోని నేరణికి తాండ ప్రాంతంలో గల దేవరగట్టు కొండల్లో 800 అడుగుల ఎత్తులో వెలిసిన మాళ మల్లేశ్వర స్వామి వేడుకలను ప్రతి యేడాది విజయదశమి నాడు వైభోగపేతంగా జరుగుతాయి. ఇక్కడ జరిగే వేడుకలు ప్రజలకు ఒళ్ళు గగుర్పొడిచే విధంగా ఉంటాయి. వేడుక ఆనాదికాలం నుండి ఆ ప్రాంత వాసులు జరుపుకుంటూ రావడం గమనార్హం. ఈ వేడుకలలో ప్రతి ఒక భక్తుడు రింగ కర్రలు చేతపట్టి బండారు పొట్లాలు తీసుకుని డుర్రు గోపరక్ నినాదాలు చేస్తూ పాల్గొన్న దృశ్యం భయంకరంగా ఉంటుంది. ఇలాంటి వేడుక జరగడానికి కారణం ఉంది.

చరిత్ర పుటలోకి వెళితే..

అలనాడు దేవరగట్టు కొండల్లో మణి, మల్ల సురల అనే ఇద్దరు రాక్షసులు ఉండేవారని వారు తపస్సు చేసుకుంటూన్న మునులను హింసిస్తూ వారికి తపస్సుకు భంగం కలిగించే వారిని, వారి బాధలు భరించలేక పార్వతి పరమేశ్వరులను, ఋషులు ప్రార్థించారని.. మల్లా సురుల నుండి రక్షించాలని వేడుకోవడం జరిగింది. వారి ప్రార్థన మేరకు పరమేశ్వరుడు కుర్మావతారంలో ఒక బండరాయిని మూల విరట్టుగా అవతరించడం జరిగింది. ఇదే కాక అశ్వవాహనంపై సతి సమ్మేతంగా మణిమల సురలను సంహరించడానికి పరమేశ్వరుడు రావడంతో మణి మలసూరులు ఓటమి పాలై ప్రాణాలు విడిచే సమయంలో పార్వతి పరమేశ్వరులను ఒక కోరిక కోరడం జరిగింది. వారి కోరిక మేరకు ప్రతి సంవత్సరం నరబలి ఇవ్వాలని వారి కోరుకోవడం అందుకు అంగీకరించిన, పరమేశ్వరుడు ప్రతి విజయ దశమి నాడు రాత్రి రాక్షస పడి ప్రాంతంలో పిడికెడు రక్తం ఇస్తానని ఒప్పుకోవడంతో మణి మల్ల సురులు ప్రాణాలు వదిలినట్టు ప్రచారంలో ఉంది. మల్లు జైత్రయాత్ర కొనసాగించి స్వామివారి రావడంతో అది కూడా విజయదశమి నాడు ముగియడంతో ఆరోజు పార్వతి పరమే శ్వరుల విగ్రహ మూర్తులను పూజించి, అశ్వ వాహనంపై కొండమీద నుండి కిందికి ఊరేగింపుగా జైత్రయాత్ర నిర్వహిస్తారు. అప్పటి నుండి ఈ సాంప్రదాయాన్ని వదలకుండా నేరిణికి ప్రాంత వాసులు జరుపుకోవడం అనవాయతీగా వస్తుందన్నారు. పేరుకే పెద్ద వేడుకైనా ఇక్కడ వర్గ వైశమ్యాలు ముఠా కక్షలకు యుద్ధవేదికగా మారి ఎందరో ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయి. ఇలాంటి భయంకర వేడుకను తిలకించడానికి మన రాష్ట్రంలో నుండి కాక కర్ణాటక రాష్ట్రం నుండి భక్తులు వస్తుంటారు.

విజయదశమికి కంకణ దారుణం జరిగిన అనంతరం దశమి రోజు అర్ధరాత్రి 12 గంటలకు నేరణికి, నేరణికి తాండ, కొత్తపేట ప్రాంతాల నుండి వేలాది మంది ప్రజలు తరలివచ్చి పాలబండ వద్ద కూర్చొని, వేడుక ముగిసే వరకు అందరూ ఒకే మాట పైన ఉండాలని, సొంత కక్షలు మాని విగ్రహాలను రక్షించుకోవాలని నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. అంతవరకు ఇతర గ్రామల రింగు కర్రలతో తప్పేట్ల తో చేసే నృత్యాలు, విన్యాసాలు ప్రశాంతంగా ఉన్న నెరణికి ప్రాంత ప్రజలు గుంపులుగా ఏర్పడి డుర్రు గోపారక్ అంటూ 8 బొబ్బు పేల్చి రింగు కర్రలు, దివిటీలు, బల్లాలు చేతపట్టి తప్పెట్లు కొడుతూ, మాకుమ్మడిగా రావడం జరుగుతుంది. అంతలో ప్రశాంతంగా ఉన్నప్రాంతం యుద్ధ వాతావరణం మారుతుంది. అక్కడి నుండి 800 అడుగుల ఎత్తులో ఉన్న మాళ మల్లేశ్వరుల గర్భగుడిలోకి వెళిపూజలు జరిపి అనంతరం అశ్వవాహనంపై పార్వతి పరమేశ్వరుల విగ్రహాలను తీసుకొని కిందికి పరిగెత్తుతూ రావడం జరుగుతుంది. ఈ సమయంలో ఎటువంటి అపాయం జరిగిన అది పట్టించుకోకుండా దైవ కార్యమంటూ వస్తూన్న సమూహాన్ని చూసి అటు పోలీసులు, ఇటు ప్రజలు దూరంగా జరగడం ఆశ్చర్యం కలిగిస్తుంది.

సాంప్రదాయం మాటున హింస సరికాదు

సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య..

ప్రతి సంవత్సరం విజయదశమి నాడు దేవరగట్టులో జరిగే బన్నీ ఉత్సవంలో జరిగే అనాగరిక చర్యల వల్ల కలిగే అనర్థాలను దేవరగట్టు పరిసరల ప్రాంతాల ప్రజలకు వివరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య అధికారులను కోరారు. ఉత్సవాలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దేవరగట్టులో సాంప్రదాయం మాటున జరిగే వేడుక హింసాత్మాకం గా మారి ప్రజల ప్రాణాలు పోయేలా కర్రలతో కొట్టుకోవడం సాంప్రదాయ వేడుక అనిపిం చుకోదని ఆయన అన్నారు. భక్తి పేరుతో ఉన్మాదం సృష్టిస్తూ హైటెక్ యుగంలో కూడా ఇలాంటి వింత వేడుకలు జరుగుతున్నాయా అని ఆశ్చర్యం కలిగిస్తుందని అన్నారు.

తరతరాలుగా వస్తున్న ఆచారమే

కర్రల సమరం కాదు..వన్నమ్మ నెరణికి గ్రామ సర్పంచ్..

విజయదశమి నాడు మూడు గ్రామాలు ఒకతాటిపై, ఒకే మాటపై నిలబడి, తరతరాలుగా వస్తున్న ఆధ్యాత్మిక సాంప్రదాయాన్ని ఆచరించి కొనసాగిస్తున్నామే తప్ప.. ఉత్సవంలో ఎవరు హింసకు పాల్పడరని అయినా అన్నారు. ఇది అనాగరిక చర్య అని కొందరు విమర్శిస్తున్న.. ఇందులో హింసకు తావులేదని తామంత కలిసి మెలిసి, ఎంతో నిష్టతో జరుపుకునే ఒక పండగ మాత్రమే అని చెప్పారు. బన్నీ జరిగే సమయంలో అందరూ ఒకే మాటపైన ఉండాలని, సొంత కక్షలు మాని విగ్రహాలను రక్షించుకోవాలని పాల బాసులు చేసి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. బన్నీ జైత్రయాత్రలో కొందరు ఆకతాయిలు అతిగా మద్యం సేవించి చేస్తున్న అల్లరి వల్లే బన్నీ ఉత్సవానికి చెడ్డపేరొస్తుందని అన్నారు..

భక్తులకు సరైన సౌకర్యాలు కల్పించాలి

(మహేష్..భక్తుడు ఆలూరు)

నియోజకవర్గ కేంద్ర పరిధిలోని దేవరగట్టులో జరిగే బన్ని ఉత్సవాలల్లో పాల్గొనే భక్తులకు సరైన సౌకర్యాలు కల్పించాలి. ఉత్సవాలకు దేవరగట్టు పరిసర ప్రాంతాల ప్రజలే, కాకుండా ఇతర రాష్ట్రాల నలుమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున వస్తారన్నారు. అలాగే జైత్రయాత్రలో పాల్గొనే భక్తులకు కర్రలు అగ్ని ఆగడాలు చేతపట్టుకుని తిప్పుతూ ఉన్న సమయంలో తీవ్రంగా గాయపడు తున్నారు.. వీరికి తక్షణమే వైద్య సేవలు అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి. భక్తులు వేలాది తరలివస్తున్న నేపథ్యంలో త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలి. దేవరగట్టు.. కొండ ప్రాంతం కావడంతో ఇలాంటి చోట్ల విషపురుగులు సంచరించే ప్రమాదం ఉంది. అందుకు రాత్రి సమయంలో భక్తులు నిద్రించడానికి అవసరమైన సత్రాలు ఏర్పాటు చేయాలి. ప్రస్తుతం వర్షాకాలం అయినందున దేవరగట్టుకు వెళ్లే దారులన్నీ బురుదమయంగా, అధ్వానంగా ఉండడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నాం. వెంటనే రోడ్లన్నీ నరి చేయాలి.

బన్నీ జైత్రయాత్ర.. డ్రోన్ కెమెరాలతో నిఘా.!

- దేవరగట్టులో భారీగా పోలీసులు మొహరింపు..
- పోలీసుల గుప్పెట్లు దేవరగట్టు పరిసర ప్రాంతాలు..
- అడుగడుగున జల్లెడ పడుతున్న వైనం..

విజయదశమి (దసరా) సందర్భంగా కర్నూలు జిల్లా ఆలూరు తాలూకా పరిధిలో ఉన్న దేవరగట్టు మాళ మల్లేశ్వర స్వామి సన్నిధిలో జరిగే బన్ని ఉత్సవాన్ని డ్రోన్ కెమెరాలతో నిఘ ఉంచుతున్నట్లు పోలీసు వర్గాలు తెలుపుతున్నాయి. బన్నీ జరిగే సమయంలో కొందరి ఆకతయిల వల్ల ఉత్సవంలో హింస చెలరేగుతున్న సమయంలో వారిని అదుపు చేసే సందర్భంలో పోలీసులకు తీవ్ర గాయాలు అవుతుండడంతో పోలీసులు డ్రోన్ కెమెరాలతో ఉత్సవాన్ని పర్యవేక్షిస్తున్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా బన్నీ జరిగే సమయంలో కొంతమంది అల్లరి మూకలు ప్రత్యర్థి వర్గాలను రెచ్చగొట్టి ప్రశాంతంగా జరుగుతున్న జత్రయాత్రను హింసాత్మకంగా మార్చుతున్న నేపథ్యంలో దేవరగట్టులో జిల్లా నలుమూలల నుంచి బలగాలను పెద్ద ఎత్తున రప్పించి.. బందోబస్తు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రాణం మీదకు తెచ్చుకునే సాంప్రదాయంపై పోలీసులు అప్రమత్తమౌతూ ప్రశాంతంగా జరిగేందుకు ఇప్పుడు నుండే చర్యలు ప్రారంభించారు..

ఈ సమయంలో ఇతర గ్రామా అడ్డు జరగకపోతే నిజంగానే యుద్ధ వాతావరణం నెలకొని రింగు కర్రలతో దివిటిలతో దాడులు చేసేకునే దృశ్యం ప్రతి ఒక్కరిని భయకన్పితులను చేస్తుంది. ఈ సమయంలో పోలీసులు, ఇతరులెవ్వరు వెళ్లకుండా ప్రేక్షక పాత్ర వహించడం గమర్హం. ప్రాణాలు పోయినా కూడా లెక్కచేయకుండా ఊరేగింపును కొనసాగిస్తారు. ఆ సమయంలో వందలకోలాది మంది గాయాలు పాలైన దృశ్యాలు విచిత్రంగా కనిపిస్తాయి. తల పగిలిన వారు, కాల్చుకున్నవారు, కాలు విరిగినవారు, తదితర గాయాలతో అనేకమంది బాధపడుతుంటారు. అందరికన్నా తలలు పగిలిన వారే ఎక్కువగా ఉండడం గమనార్హం. అక్కడ నుండి ముళ్ళబండ వద్దకు వెళ్లి పూజలు జరిపి పాదాలకట్టకు వెళ్తారు. అక్కడి పూజనంతరం రాక్షసులు నివసించిన స్థలంలో పూజారి గొరవయ్య పిడికెడు రక్తం తొడ కండరాల నుండి చిందించడం జరుగుతుంది. అనంతరం ఆ తొడ పై ఏర్పడిన గాయానికి బండారు పూసి డుర్రు గోపరాక్ అంటూ బన్నీ వృక్షం వైపు వెళ్తారు. పూజలు జరిపిన, ఉదయం 6 గంటల సమయంలో బసవేశ్వర ఆలయం పై నిలబడి భవిష్యత్తు వాణి, దైవకార్యాలను వివరిస్తారు. భవిష్యత్తులో ధాన్యం ధరలు, మేలు, కీడు, గురించి వివరించడం జరుగుతుంది. ఆ సమయంలో దైవ వాణి ని ప్రతి ఒక్కరూ అలకించడం జరుగుతుంది. అనంతరం తిరిగి యుద్ధ వాతావరణం నెలకొని ఒళ్ళు గగ్గుర్పొడిచే రింగు కర్రలతో కొట్టుకోవడం జరుగుతుంది. ఈ సమయంలో కూడా అనేకమంది గాయాలపాలౌతారు వారు తమ గ్రామాలకు తిరిగి ఇంటి ముఖం పడతారు. మరుసటి రోజు రథోత్సవంలో వేలాది మంది భక్తులు పాల్గొంటారు. ఆ మరుసటి దినము గొరవయ్య ఆట, గొలుసులు తెంపులాట, కార్యక్రమం ప్రతి ఒక్కరిని ఆకర్షిస్తుంది. గొరవయ్యాలు జంతువుల మాదిరిగా తట్టలో వేసిన పాలు, పెరుగును తాగడానికి నృత్యం చేస్తూ పోటీపడతారు. ఈ కార్యక్రమానికి ముందు గొలుసులు తెంపే కార్యక్రమం చేపడతారు. పూజారి తన చేతికి గొలుసు కట్టుకొని ఒక రాతిబండ కు గొలుసును బిగించి డుర్రు కోపరక్ అంటూ గొలుసును తెంపడం ప్రతి ఒక్కరిని ఆశ్చర్యం కలిగిస్తుంది. ఆ మరుసటి దినం వసంతోత్సవంతో స్వామి వారి విగ్రహాలు నెరణికి గ్రామానికి చేరుకోవడంలో దేవరగట్టు కొండల్లో మాళ మల్లేశ్వరుల వేడుక ముగుస్తుంది. భక్తి పేరుతో ఉన్మాదం సృష్టిస్తూ హైటెక్ యుగంలో కూడా ఇలాంటి వింత వేడుకలు జరుగుతాయా.? అనేది పలువురికి ప్రశ్నగా మారింది. లేదన్నది.. ప్రశ్నార్థకం. గతానికి ఇప్పటికీ పోల్చుకుంటే వేడుకలలో చాలా మార్పు వచ్చిందని, అయితే బన్నీ ఉత్సవంలో ఈ రింగు కర్రలను తీసుకుపోవడం. పల్లె ప్రాంతాల వారు మానుకోవడం లేదు. దీనిపై పోలీసులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వారం రోజులు పాటు జరిగే ఈ వేడుకలను తిలకించడానికి లక్షలకొలది భక్తులు వస్తుంటారు. గతంలో సౌకర్యాలు తక్కువగా ఉండేవి. ప్రస్తుతం ఆలయ నిర్వహణ కమిటీ లక్షలాది రూపాయలతో 800 అడుగుల ఎత్తులో ఉన్న గర్భ గుడి వరకు మెట్లు వేయించారు. అలాగే మండపాలు కట్టించి భక్తులకు సౌకర్యాలు కల్పించారు. లక్షలాది రూపాయలతో నూతనంగా రథన్ని తయారు చేయించి, సి సి రోడ్డు వేయించారు.

అనేకమంది భక్తులు ఇచ్చే విరాళాలతో దేవరగట్టు ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. భక్తాదుల కొరకు ఆర్టీసీ వారు బస్సు సౌకర్యం కల్పిస్తే ఇంకా అభివృద్ధి చెందడానికి అవకాశంవుంది. ఈ దేవరగట్టు కొండ ప్రాంతాల్లో నెమలి కేకలతో, వివిధ రకాల పక్షుల అరుపులతో పచ్చని చెట్లతో కళకళలాడుతున్న ఈ ప్రాంతాన్ని చూడటానికి బహు సుందరంగా ఉంటుంది.

చుట్టూ కొండలు ఉండడం వల్ల అనేక మంది సేదతీరడానికి ఇష్టపడతారు. అలాగే ఈ కొండల్లో సీతాఫలం వృక్షాలు అధికంగా ఉండడం వల్ల సీజను వృక్షాలను ఉన్న పండ్లను తెంపుకొని ఆలూరు, ఆదోని, హెూలగుంద, బళ్లారి, తదితర ప్రాంతాల్లో విక్రయించడం జరుగుతుంది. దేవరగట్టుకు చేరుకోవాలంటే ఆలూరు నుండి అరికెర మీద దేవరగట్టు కొండకు రావడానికి రహదారి ఉన్నది. అలాగే హెూలగుంద నుండి సుళవాయి, విరుపాపురం, మిందగా దేవరగట్టు చేరుకోవచ్చు.

దేశంలో అత్యంత వైభవంగా, భయంకరంగా జరిగే ఒళ్ళు గగ్గుర్పొడిచే ఈ బన్నీ వేడుక తిలకించడానికి ఎంతోమంది విజయదశమి ఎప్పుడు వస్తుందోనని ఆసక్తిగా ఎదురు చూస్తుంటారు. ఈ దేవరగట్టు ప్రాంతాన్ని పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి టూరిజం శాఖ వారు రూ లక్షలతో వసతి గృహం నిర్మాణకి చర్యలు తీసుకుంటానన్నారు.

వరల్డ్ ఆర్థరైటిస్ డే పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-బళ్ళారి చౌరస్తా : స్థానిక కొత్త బస్టాండ్ సమీపంలోని జంకేర్ కామినేని హాస్పిటల్‌లో శుక్రవారం వరల్డ్ ఆర్థరైటిస్ డే పై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమం లో డాక్టర్ రవి బాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 12న వరల్డ్ ఆర్థరైటిస్ డే గా జరుపుకుంటారని తెలిపారు. ఆర్థరైటిస్లో 100 రకాల జబ్బులు ఉన్నాయని తెలిపారు.అందులో ఒస్టియోఆర్థరైటిస్, రూమటాయిడ్ ఆర్థరైటిస్ వంటి రోగాలు ఉన్నాయని వెల్లడించారు. సర్వే రిపోర్ట్ ఆదారంగా ఈ వ్యాధులు ప్రపంచవ్యాప్తంగా 350 మిలియన్ల వ్యక్తులను ప్రభావితం చేస్తున్నాయని పేర్కొన్నారు. ఆర్థరైటిస్ లక్షణాలు, సంకేతాల గురించి అవగాహన పెంచుకోవడం, వ్యాధి నిర్వహణ గురించి ప్రోత్సహించడం, మెరుగైన చికిత్స కూడా కోసం సరైన హాస్పిటల్‌ని ఎంచుకోవడం కూడా కీలకమని చెప్పారు. హాస్పిటల్స్ ఎండి డాక్టర్ చంద్రశేఖర్ డాక్టర్ రాఘవేంద్ర ఎండి కార్డియాలజిస్ట్,డాక్టర్ రామ్మోహన్ రెడ్డి హెచ్.ఓ.డి ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్ పాల్గొన్నారు.

తమలపాకుల అలంకరణలో లక్ష్మమ్మ

విశాలాంధ్ర - ఆదోని : దసరా నవరాత్రుల్లో భాగంగా శుక్రవారం శ్రీ మహాయోగి లక్ష్మమ్మ అవ్వ తమలపాకుల అలంకరణతో భక్తాదులకు దర్శనం ఇవ్వడం జరిగిందని ఆలయ ధర్మకర్తలు రాయచోటి రామయ్య, రాయచోటి సుబ్బయ్యలు తెలిపారు. నవరాత్రుల సందర్భంగా భక్తాదుల కోసం అమ్మవారిని ప్రత్యేక అలంకరణలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేయడం జరిగిందని తెలిపారు. అమ్మవారి దర్శనం కోసం భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.